9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

అమరావతి సంపుటి : 8 సంచిక : 15 పేజీలు : 4 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వారపత్రిక వెల : రూ. 2.00 | సోమవారం 30,ఏప్రిల్ - ఆదివారం 07, మే 2023

AMARAVATI VOL : 8, ISSUE:15, PAGES : 4 | ANDHRA PRADESH CAPITAL FIRST TELUGU WEEKLY PRICE: RS.2.00 | Mon 30,Apr - Sun 07, May 2023

## ప్రత్యేక విమానం ద్వారా సొంత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు...

**అమరావతి.**

**మణిపూర్‌లో చిక్కుకున్న ఏపీ విద్యార్థులను సురక్షితంగా స్వస్థలాలకు పంపించేందుకు ముమ్మరంగా ప్రభుత్వం సన్నాహాలు.**

**ప్రత్యేక విమానం ద్వారా సొంత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు.**

**స్పెషల్ ఫ్లైట్ ఏర్పాటుకు అంగీకరించిన సివిల్ ఏవియేషన్ శాఖ.**

అమరావతి: మణిపూర్‌లో అల్లర్లు కారణంగా చిక్కుకుపోయిన తెలుగు విద్యార్థులను సురక్షితంగా వారి స్వస్థలాలకు చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటోంది. ఇప్పటివరకు దాదాపు 100 మంది ఏపీ విద్యార్థులు మణిపూర్‌లో చదువుతున్నట్టు గుర్తించారు.

వీరిని ప్రత్యేక విమానంలో తరలించడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది. ఈ మేరకు పౌరవిమానయానశాఖ అధికారులతో మాట్లాడుతున్నారు. ప్రత్యేక విమానం ద్వారా ఏపీ విద్యార్థులను తరలించడానికి పౌరవిమానయానశాఖ అంగీకరించింది. ఈ మేరకు ప్రత్యేక విమానాన్ని ఎన్నిగంటలకు ఏర్పాటు చేస్తామన్న సమాచారంతో పాటు ఏ విమానంలో తరలిస్తామన్నది తెలియజేస్తామని పౌరవిమానయానశాఖ అధికారులు తెలిపారు.



గుంటూరు జిల్లా తాడికొండల నియోజవర్గం తుళ్లూరు లో చలివేంద్రం ప్రారంభ కార్యక్రమం లో పాల్గొన్న కత్తెర సురేష్ , వైస్సార్సీపీ మండల నాయకులు, మొహమ్మద్ రఫీ తదితరులు

## ప్రతి రైతుకు ఇన్సూరెన్స్ చేయించి నష్టం జరిగి నప్పుడు వెనువెంటనే ఇన్పుట్ సబ్సిడీ

తణుకు: రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతి రైతుకు ఇన్సూరెన్స్ చేయించి, నష్టం జరిగినప్పుడు వెనువెంటనే రైతులకు అందించి ఆదుకున్న ఘనత ముఖ్య మంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి కే దక్కు తుందని రాష్ట్ర పౌరసర ఫరాలు, వినియోగ దారుల శాఖ మంత్రి కారుమూరి.వెంకట నాగేశ్వరావు అన్నారు... రైతులు ఇంబ్బందులు పడకూడదని ,పంట అంతా కోనుగోలు చెయ్యాలని , సకాలంలో డబ్బులు చెల్లించాలని ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి మంత్రులకు,జిల్లా యంత్రాంగం కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నారని అయన అన్నారు. ఆన్లైన్ గాని ఆప్ లైన్లో గాని ధాన్యం కొనుగోలు చెయ్యాలని అధికారులకు ఆదేశించామన్నారు. గోనె సంచులు, వాహనాలు కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని అయన అన్నారు. ప్రభుత్వం తరపున ప్రతి రైతుకు ఇన్సూరెన్స్ చేయించి నష్టం జరిగి నప్పుడు వెనువెంటనే ఇన్పుట్ సబ్సిడీ అందించిన ఘనత మన రాష్ట్ర ప్రభుత్వం దక్కుతుందని అయన అన్నారు.ప్రతి పక్ష నాయ కుడు అలోచన లేకుండా మాట్లాడు తున్నారని ఆయన పాలనలో రైతు లకు ఇన్పుట్ సబ్సిడీ గాని మరి ఇతర ప్రయోజనాలు కల్పించారా , ఈ రోజు ప్రతి పక్ష నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారని అయన మాటలు ఎవ్వరూ నమ్మట లేదని ఆయన అన్నారు.

రైతులకు అన్ని విధాలుగా ప్రయోజనాలు కల్పించి,రైతు శ్రేయస్సు కోసం అను నిత్యం ముఖ్య మంత్రి ఆలోచనలు చేసి అనేక పథకాలు అమలు చేసి చూపిస్తున్నారని అయన అన్నారు. రైతుకు పంట నష్టం జరిగిన నెల లోనే ఇన్సూరెన్స్ అందించి రైతు లను ఆదుకుంటున్నామన్నారు.

# బాల్య వివాహాలు జరగకుండా చదువుకు ప్రోత్సాహం...

తాడేపల్లి: సామాజిక విప్లవం కోసం బాల్య వివాహాలు జరగకుండా చదువుకు ప్రోత్సాహం ఇవ్వాలని 10 వ తరగతి చదవాలనే ఆలోచన గొప్ప కార్యక్రమం, మీరు చేస్తున్న ఈ గొప్ప కార్యక్రమం పేదల కుటుంబాలలో వెలుగులు



తీసుకొస్తుంది, మీ ఆలోచనలకు ధన్యవాదాలు అంటూ మంత్రి మేరుగ నాగార్జున కొనియాడారు. వైయస్ఆర్ కళ్యాణమస్తు, షాదీ తోఫా జనవరి–మార్చి త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 12,132 మంది లబ్ధిదారులకు రూ. 87.32 కోట్ల ఆర్థిక సాయాన్ని క్యాంప్ కార్యాలయంలో బటన్ నొక్కి వారి ఖాతాల్లో సీఎం వైయస్ జగన్ జమ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అందరికీ నమస్కారం, ఈ రోజు పేదల స్థితిగతులు మార్చడానికి సీఎం అనేక కార్యక్రమాలు అమలుచేస్తున్నారు. దానిలో భాగంగా చదువులకు ప్రాధాన్యత, సమాజంలో ఉన్న పేదకులాలను ఆదుకోవడం ఇలా అనేక కార్యక్రమాలు చేస్తున్నారు, ప్రతిపక్షంలో ఉన్న నాయకులు కళ్యాణమస్తు తీసేశారంటున్నారు కానీ వారు అధికారంలో ఉన్నప్పుడు 17 వేలకు పైగా లబ్ధిదారులకు సుమారు రూ. 70 కోట్లు ఎగ్గొట్టిన పరిస్థితి, మీరు మాత్రం సామాజిక విప్లవం కోసం బాల్య వివాహాలు జరగకుండా చదువుకు ప్రోత్సాహం ఇవ్వాలని 10 వ తరగతి చదవాలనే ఆలోచన గొప్ప కార్యక్రమం, మీరు చేస్తున్న ఈ గొప్ప కార్యక్రమం పేదల కుటుంబాలలో వెలుగులు తీసుకొస్తుంది, మీ ఆలోచనలకు ధన్యవాదాలు, టీడీపీ వారు ఎన్నికల మందు పెట్టారు, కానీ మీరు అలా కాకుండా పేద కుటుంబాలకు వివాహం భారం కాకుండా ఉపయోగపడేలా ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చారు, వారందరి తరపునా సీఎంగారికి ధన్యవాదాలు.

### ఉమాదేవి, లబ్ధిదారు, ఏలూరు

జగనన్నా నమస్కారం, మాది నిరుపేద కుటుంబం, మేం ముగ్గురం అక్కాచెల్లెళ్ళం, నేను మీరు ఇచ్చిన ఫీజు రీఇంబర్స్‌మెంట్ ద్వారానే డిగ్రీ పూర్తిచేశాను, థ్యాంక్యూ అన్నా, నా చెల్లి ఇంటర్ చదువుతుంది, అమ్మ ఒడి అందుతుంది, మాకు చాలా పథకాలు అందాయి, నాకు చాలా సంతోషంగా ఉంది, నాకు కళ్యాణమస్తు పథకం క్రింద రూ. 50 వేలు అందాయి, ఈ డబ్బును నేను సద్వినియోగం చేసుకుంటాను, అడగనిదే అమ్మైనా అన్నం పెట్టదు కానీ మీరు అడగకుండానే ఇన్ని వరాలు కురిపిస్తున్నారు. మా నాన్న గారికి చేతికి ఆపరేషన్ చేయాలన్నారు అది కూడా ఆరోగ్యశ్రీ ద్వారా చేయించుకున్నారు, మీ మేలు మరిచిపోలేను, మీరే రావాలి, మా నమ్మకం మీరే, మా భవిష్యత్ మీరే, థ్యాంక్యూ అన్నా.

### షేక్ పర్వీన్, లబ్ధిదారు, కర్నూలు (ఈమె కుమార్తెకు వివాహం అయింది)


సీఎం గారికి నమస్కారం, నేను మా కుమార్తెకు వివాహం చేయడం ఎలాగా అని చాలా ఆలోచించాం, గతంలో రూ. 50 వేలు ఇచ్చేవారు కానీ మీరు ఇప్పుడు వైఎస్సార్ షాదీతోఫా కింద రూ. 1 లక్ష ఇస్తున్నారు. చాలా సంతోషం, మాకు మీ పథకాలు అందుతున్నాయి, మా పిల్లలు గవర్నమెంట్ స్కూల్‌లో చదువుతున్నారు, అమ్మ ఒడి వస్తుంది, మంచి భోజనం ఇస్తున్నారు, పుస్తకాలు, బ్యాగు, స్కూల్ కిట్ అన్నీ ఇచ్చారు, ఒకటో తారీఖు ఉదయమే వలంటీర్ వచ్చి మా ఇంట్లో ఫించన్ కూడా ఇస్తున్నారు, చాలా సంతోషంగా ఉన్నాం, మీరు మళ్ళీ సీఎం కావాలని అల్లాని ప్రార్ధిస్తున్నాం

### షేక్ సబిహా, కర్నూలు, (షేక్ పర్వీన్ కుమార్తె)

నమస్కారం సార్, మాకు షాదీ తోఫా పథకంలో రూ. 1 లక్ష అందాయి, మా లాంటి పేద మైనార్టీలకు ఇది చాలా ఉపయోగకరం, మీరు ఇస్తున్న విద్యాదీవెన, విద్యాకానుక, ఫీజు రీఇంబర్స్‌మెంట్ వల్ల అనేకమంది పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుతున్నారు. మీ పథకాలు చాలా బాగున్నాయి, నవరత్నాల ద్వారా మేం లబ్ధిపొందాం, మేం చాలా సంతోషంగా ఉన్నాం, మీరు మళ్ళీ సీఎం కావాలని కోరుకుంటున్నాం.

### కల్పన, లబ్ధిదారు, బాపట్ల

జగనన్నా నమస్తే, నాకు ఇద్దరు పిల్లలు, నా భర్త చనిపోయారు, నా పిల్లలకు అమ్మ ఒడి అందింది, విద్యాదీవెన, వసతి దీవెన అందాయి, మీరు ఏర్పాటుచేసిన సచివాలయాల ద్వారా నాకు అన్నీ అందుతున్నాయి, పెళ్ళి చేసే స్థోమత లేదనుకున్న సమయంలో ఈ పథకం గురించి వలంటీర్ చెప్పారు, రూ. 1 లక్ష అప్పు చేసి పెళ్లి చేశాను, మీరు ఇచ్చిన ధైర్యంతో ముందుకెళ్ళాను, మీరు ఈ రోజు రూ. 1 లక్ష వేశారు, సొంత తోడబుట్టిన అన్న కూడా వేయరు కానీ మీరు వేస్తున్నారు, చాలా సంతోషంగా ఉంది. మీరే మళ్ళీ సీఎంగా రావాలని కోరుకుంటున్నాం, నాలాంటి పేద అక్కచెల్లెమ్మలకు అన్నలా, మా పిల్లలకు మేనమామలా మీరు సంతోషంగా ఉండాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.



రాజధాని వార్తలు

# R5 జోన్ ఎలా ఇస్తారు !?

వైస్సార్సీపీ ప్రభుత్వం పేదలకు ఇవ్వడసిన భూమి రాజధాని అమరావతి మాస్టర్ ప్లాన్ లోనిది. పేదలకు గత ప్రభుత్వమే కొంత భూమిని కేటాయించింది. ఇల్లు లేని నిరుపేదలైన అమరావతి వాసులకు ఈ భూమిని ఇవ్వాలని గతంలోనే నిర్ణయించారు. ఆచరణలో జాప్యమే ఈ వివాదానికి ఒక కారణంగా చెప్పవచ్చు. ఆర్-5 జోన్‌పై కేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని అమరావతి రైతులు మండిపడుతున్నారు. కోర్ట్ తీర్పు వచ్చిన తరువాత ప్రభుత్వం చర్యలు తీసుకుంటేనే మంచిది. లేకుంటే ఏంతో ప్రయాసపడి చివరికి అభశుపాలు పడటమే !? ఆర్-5 జోన్‌పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు ఏపీ హైకోర్టు నిరాకరించడంతో రాజధాని అమరావతి రైతులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంలో ఎస్ఎల్‌పీ దాఖలు చేశారు. త్వరలో సుప్రీంకోర్టులో ఈ అంశాన్ని రైతుల తరపు న్యాయవాదులు ప్రస్తావించనున్నారు. అయితే ఓవైపు సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగానే అమరావతి ఆర్-5 జోన్‌లో సెంటు స్థలాలకు రెవెన్యూ సిబ్బంది హద్దురాళ్ళు పాతుతున్నారు. కృష్ణయ్యపాలెంలో కూడా సరిహద్దు రాళ్లు వేస్తూ, జంగిల్ క్లియరెన్స్ చేయిస్తూ అధికారులు పనిచేస్తున్నారు. ఆర్ - 5 జోన్‌లో ప్రభుత్వ చర్యలకు నిరసనగా కృష్ణయపాలెంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు ఎదురు చూడాలంటూ ప్రభుత్వానికి-AP Government, సీఆర్డీఏ అధికారులకు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

తీర్పు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వస్తే ఇక్కడ ఫ్లాట్లు పొందిన నిరుపేదలను ప్రభుత్వం మోసం చేసినట్టే అని రైతులు చెబుతున్నారు. పేదలకు ఆర్-5 జోన్‌లో కాకుండా ఆర్-3 జోన్‌లో 120 గజాలు చొప్పున ఐదు శాతం కేటాయించిన భూములు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం సెంటు స్థలం ఎత్తుగడ ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని అని రైతులు అంటున్నారు. మంగళగిరి తాడికొండ నియోజకవర్గంలో గెలుపొందేందుకు ఇదో కుయుక్తి అని రాజధాని రైతులు వ్యాఖ్యలు చేశారు. అంతేకాకుండా మాస్టర్ ప్లాన్ ను మళ్ళా మార్చవలసి రావొచ్చు. ప్రభుత్వం ఇవ్వాలనుకుంటున్న ఈ భూమి రైతులదీ. రాజధాని కొరకు రైతులు ఇచ్చిన ఈ భూమిని రాజధాని అవసరాలకు ముందుగా ఉపయోగించాల్సిందే. ఆ తరువాతనే మిగులు భూములని వాడాలి. అత్యవసరమైతే రాజదాని చుట్టుప్రక్కల భూమిని ప్రభుత్వం తీసుకోవచ్చు కదా !? రైతులకు అభివృద్ధి చేసి ఇవ్వాల్సిన ప్లాట్లను ఇవ్వకుండా , రాజధాని అమరావతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా , కేవలం భూములను మాత్రమే తీసుకుని పేదలకంటూ R5 జోన్ లో కేటాయించటం సమంజసం కాదు. తప్పకుండ ఇళ్ళు లేని నిరుపేదలకు కనీసం 2 సెంట్లన్నా ఇవ్వాల్సిందే. అది కుడా స్థానిక పేదలకు. ఏపీ లోని పేదలందరికీ ఇక్కడే ఇవ్వాలంటే కుదరని పని. ఎవరు ఎక్కడ ఉంటె అక్కడే ఇల్లు ఇవ్వాలి. అది వారికీ ఉపయోగకరం.

రాజధాని అమరావతిని అభివృద్ధి చేసి మిగులు భూములను ప్రభుత్వం సి ఆర్ డిఏ చట్టం ప్రకారం వ్యాపారాలకు, లేక పేదల ఇళ్ల కో ఇస్తే అమరావతి ప్రాంత ప్రజలు, పేద ప్రజలు హర్షిస్తారు. ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచించవలసిందే .

## చదువే స్థితిగతులను మార్చగలిగేది-ఎమ్మెల్యే ఆర్కే

**-మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా పదో తరగతి ఫలితాల్లో మొదట గెలిచిన విద్యార్థులకు అభినందన**

**-ఉత్తమ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే ఆర్కే పారితోషకం అందజేత**

మంగళగిరి: మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ మంగళగిరి టౌన్, రూరల్, తాడేపల్లి టౌన్, రూరల్ లో ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల ఇళ్లకు ఈరోజు ఉదయం 8.00 గంటల నుండి ఎమ్మెల్యే ఆర్కే విద్యార్థుల ఇళ్లకు వెళ్లి విద్యార్థులను వారి తల్లిదండ్రులను కలిసి అభినందించి ఒక్కొక్క విద్యార్థికి 10,000/- రూపాయల పారితోషాకాన్ని ఆ విద్యార్థులకు స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా అందజేశారు.

మంగళగిరి పట్టణం నందు రత్నాల చెరువులో zphs నందు చదువుతున్న గోలి విజయ దుర్గ అనే విద్యార్థి (579)కి, మంగళగిరి రూరల్ పెదవడ్లపూడి జడ్పీహెచ్ఎస్ నందు గుర్రం రమ్య (577) కి, తాడేపల్లి జడ్.పి.హెచ్.ఎస్ నందు రామ తులసి (509) కి, కొలనుకొండ కు చెందిన ఉదయ నాగలక్ష్మి (588) ల ఇళ్ళకు వెళ్లి వారిని అభినందించి, ఒక్కొక్కరికి 10 వేలు పారితోషకాన్ని అందజేశారు.

ప్రభుత్వ ప్రోత్సాహంతో విద్యార్థులందరూ బాగా చదువుతున్నారని, వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు నాడు నేడు, అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద, వసతి దీవెన వంటి సంక్షేమ పథకాలను పేద విద్యార్థుల కోసం ప్రవేశపెట్టారని, సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ఆశయాలను నిలబెడుతూ ఈరోజు విద్యార్థులందరూ మంచి ఉత్తీర్ణత సాధిస్తున్నారని అన్నారు.

# అరుణాచల్ ప్రదేశ్ మాది... కాదు మాది..భారత్-చైనా మధ్య ఘర్షణ వాతావరణం




అరుణాచల్ ప్రదేశ్ ముమ్మాటికీ భారత్ లోని అంతర్భాగమే అని భారత్ గర్జించింది. అరుణాచల్ ప్రదేశ్ లోని 11 ప్రాంతాలకు చైనా కొత్త పేర్లు ప్రకటించడంతో ఈ పరిస్థితి చోటుచేసుకుంది. కొత్తపేర్లు పెట్టినంత మాత్రానా అవి భారత్ భూభాగం కాకుండా పోదని భారత్ స్పష్టం చేసింది. దీనికి అమెరికా మద్దతు తెలిపింది. ఈ క్రమంలో రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిని, జర్నలిస్టులను ఇరు దేశాలు బహిష్కరించాయి. అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దుల్లోఘర్షణ వాతావరణం నెలకొనడంతో ప్రధానమంత్రి మోడీ మిలటరీని సర్వసన్నంద్ధంగా ఉంచాల్సిందిగా కోరారు.

### ఈ పరిస్థితిపై తాజా సమాచారం...

చైనా దూకుడు పెంచి, ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటోంది. అందులో భాగంగా టిబెటన్,పినియిన్ ల్లో మూడోసారి పేర్లను ప్రకటించింది. అరుణాచల్‌ప్రదేశ్‌లోని 11 ప్రదేశాలకు పెట్టిన కొత్త పేర్లను చైనా సివిల్ ఎఫైర్స్ మినిస్ట్రీ ఆమోదించించడంతో రెండు దేశాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. మొదటిసారి నవంబర్ 2017లోను, మరికొద్ది రోజుల తర్వాత, టిబెట్ ఆత్మాధ్మిక వేత్త దలైలామ అరుణాచల్ ప్రదేశ్లో పర్యటన తర్వాత పేర్లను మార్చింది.

2021 డిసెంబరులో అంటే చైనా న్యూ లాండ్ బోర్డర్ (చైనా కొత్త సరిహద్దు చట్టం ) అమలులోకి వచ్చే రెండు రోజుల ముందు పేర్లను మరొకసారి పేర్లను ప్రకటించింది. ఈ వారం మరో సారి పేర్లు మార్చడం తెలిసిందే. 2017లో చైన డొక్లాం సంక్షోభానికి తెరతీసింది. దీంతో భారత్ ,భూటాన్ చైనా మధ్య టెన్షన్ ను నెలకొల్పింది. వాస్తవానికి చుండీ లోయ ప్రాంతం దగ్గర్లోని డొక్లాం పీఠభూమి. చైనా %--% భారత్ మధ్య ఉన్న ఈ ప్రాంతం వివాదాస్పదంగా మారింది. సిలీగూడి కార్ డార్ కి చాలా దగ్గరగా ఉన్న ఈ ప్రాంతంకూడా తమేదే అని చైనా ప్రకటించడంతో భూటాన్ తో ఉన్న స్నేహంతో భారత్ వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సి వచ్చింది.

అరుణాచల్ ప్రదేశ్‌లోని 90 వేల చదరపు కిలోమీటర్ల భూభాగం తమదేనని చైనా వాదిస్తోంది. ఆక్సాయ్ చిన్ పశ్చిమ ప్రాంతంలోని 38 వేల చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని చైనా అక్రమంగా ఆక్రమించిందని ఇండియా చెబుతోంది.

చైనా అధికారిక వార్తా పత్రిక గ్లోబల్ టైమ్స్ కథనం ప్రకారం, అరుణాచల్ ప్రదేశ్‌లోని 11 ప్రాంతాల పేర్లను చైనీస్, టిబెటన్, పిన్‌యున్ భాషల్లో చైనా సివిల్ ఎఫైర్స్ మినిస్ట్రీ ఆమోదించింది. వాటిలో రెండు భూబాగాలు, రెండు నివాస ప్రాంతాలు, ఐదు పర్వత శిఖరాలు, రెండు నదులు ఉన్నాయి. మరో రెండు ఇతర ప్రాంతాలు ఉన్నాయి.
చైనా కేబినెట్ స్టేట్ కౌన్సిల్ నిబంధనల మేరకు ఆయా ప్రాంతాల పేర్లు మార్చినట్టు గ్లోబల్ టైమ్స్ తెలిపింది. సౌత్ వెస్టర్న్ చైనాలోని షిజాంగ్ అటానమస్ రీజియన్‌లో ఈ ప్రాంతాలు ఉన్నట్లు ప్రచురించింది.

### చైనా చర్యలను భారత్ ఖండించింది.

“ ఆ నివేదికలు చూశాం. వాటిని నిర్ద్వంద్వంగా తిరస్కరించాం. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో భాగమే. అది భారత్‌లో భాగం.. ఎప్పటికీ ఇండియాలో ఒక ముఖ్యమైన ప్రాంతంగా ఉంటుంది. పేరు మార్చేందుకు చేసే ప్రయత్నాలు నిజాన్ని మార్చలేవు “ అని భారత విదేశీ వ్యవహారాలశాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి స్పష్టం చేశారు.
ఆ ప్రాంతాలకు పేర్లు పెట్టడం ద్వారా వాటిని చట్టబద్ధం చేసే ప్రయత్నం చైనా చేసిందని చైనీస్ నిపుణులు అభిప్రాయపడుతున్నారని గ్లోబల్ టైమ్స్ తెలిపింది.

### అరుణాచల్‌ప్రదేశ్‌పై చైనా వాదనేంటి?

భారత్‌తో 1962లో జరిగిన యుద్ధంలో అరుణాచల్ ప్రదేశ్‌లోని సగానికి పైగా భూభాగాన్ని చైనా ఆక్రమించింది.ఆ తర్వాత చైనా కాల్పుల విరమణ ప్రకటించింది. తన సైన్యాన్ని మెక్‌మోహన్ రేఖ నుంచి వెనక్కు రప్పించింది.
అరుణాచల్ ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్ ప్రాంతంగా చైనా చెబుతోంది. టిబెట్‌కు చెందిన మతగురువు దలైలామా నుంచి భారత ప్రధాని వరకూ అరుణాచల్‌ను సందర్శించడంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది.
2009లో అప్పటి భారత ప్రధాని మన్మోహన్ సింగ్, 2014లో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనలపై చైనా అభ్యంతరం తెలిపింది.
మెక్‌మోహన్ రేఖను చైనా బేఖాతరు
భారత్, టిబెట్ మధ్య 1914కి ముందు నిర్దేశిత సరిహద్దు ఉండేది కాదు.
ఆ సమయంలో భారత్ బ్రిటిష్ పాలనలో ఉంది.ఆ తర్వాత భారత్, టిబెట్ ప్రభుత్వాల మధ్య షిమ్లాలో ఒక ఒప్పందం కుదిరింది.అప్పటి బ్రిటిష్ ఏలుబడిలో టిబెట్ ప్రభుత్వ ప్రతినిధిగా ఉన్న హెన్రీ మెక్‌మోహన్ 1938లో ఆ ఒప్పందంపై సంతకం చేశారు.
ఆ తర్వాత 1954లో నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ ప్రావిన్స్ ఆవిర్భవించింది. ఆ ఒప్పందం ద్వారా భారత్‌లోని తవాంగ్‌తో సహా నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ రీజియన్, టిబెట్ మధ్య సరిహద్దు అమల్లోకి వచ్చింది.భారత్‌కు 1947లో స్వాతంత్ర్యం వచ్చింది. అదే సమయంలో 1949లో రిపబ్లిక్ ఆఫ్ చైనా అవతరించింది.
అయితే, షిమ్లా ఒప్పందాన్ని చైనా తిరస్కరిస్తోంది. టిబెట్‌పై తమకు హక్కు ఉందని, టిబెట్ ప్రభుత్వ ప్రతినిధిగా సంతకం చేసిన ఒప్పందాన్ని అంగీకరించేది లేదని చెబుతోంది.

### ఈ వివాదం ఎప్పుడు మొదలైంది?

1951లో టిబెట్‌ను చైనా ఆక్రమించుకోవడంతో భారత్, చైనా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇరుదేశాల మధ్య తొలిసారి ఉద్రిక్తత నెలకొంది.టిబెట్‌కు స్వాత్రంత్ర్యం ఇస్తామని చైనా చెబుతూ వచ్చింది. మరోవైపు, టిబెట్‌కు భారత్ ప్రత్యేక దేశంగా గుర్తింపు ఇచ్చింది.
అప్పట్లో అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు కాలేదు. 1972కి ముందు అరుణాచల్ ప్రదేశ్, నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ ఏజెన్సీగా ఉండేది.
ఆ తర్వాత 1972 జనవరి 20న అరుణాచల్ ప్రదేశ్ పేరుతో కేంద్ర పాలిత ప్రాంతం ఏర్పాటైంది. ఆ తర్వాత 1987లో అరుణాచల్ ప్రదేశ్‌కు ప్రత్యేక రాష్ట్ర హోదా దక్కింది.
తవాంగ్‌లోని 400 ఏళ్ల చరిత్ర కలిగిన బౌద్ధపీఠాన్ని కూడా అరుణాచల్ ప్రదేశ్‌లో భాగంగా చూపించడం చైనా వాదనలకు ఒక కారణంగా చెప్పొచ్చు.
అక్కడ బౌద్ధపీఠం స్థాపించడంతో భారత్, టిబెట్ మధ్య సరిహద్దు గుర్తించే ప్రక్రియ మొదలైంది.
”లద్దాఖ్ ఘర్షణ తర్వాత, తవాంగ్‌లోని బౌద్ధపీఠాన్ని ఆక్రమించుకుని బుద్ధిజాన్ని తన నియంత్రణలో ఉంచుకోవాలని చైనా భావిస్తోంది. తవాంగ్ పీఠానికి 400 ఏళ్ల చరిత్ర ఉంది. అంతేకాకుండా ఆరో దలై లామా కూడా 1683లో తవాంగ్‌లోనే జన్మించారని బలమైన విశ్వాసం.
టిబెట్ మత గురువు దలై లామా ఈ ప్రాంతంలో పర్యటించడాన్ని కూడా చైనా వ్యతిరేకిస్తోంది. 2009లో దలైలామా టిబెట్‌లో పర్యటించిన సమయంలోనూ నిరసన తెలిపింది.
ఆ భూభాగం ఇండియాదే : అమెరిక

కొత్త పేర్లతో భారత్ భూభాగంలో చైనా చొచ్చుకొచ్చే ప్రయత్నాలను అమెరికా ఖండించింది. భారత - అమెరిక సంబంధాలు, రాయబారి ఎర్రిక్ గార్సెట్టి అరుణాచల్ ప్రదేశ్ భారత్ భూభాగమని, రెండు దేశాలు ఆర్థిక, సాంకేతిక, మిలటరీ వ్యవహారాల్లో సహకారం అందించుకుంటున్నాయని ఆమె తెలిపారు.

### జర్నలిస్టులకు ప్రతిబంధకాలు

చైనా, భారత్ మధ్య ఘర్షణ వాతావరణం తలెత్తడంతో జర్నలిస్టులకు ప్రతిబంధకాలు ఏర్పడ్డాయి. చైనా జర్నలిస్టును దేశం విడిచి వెళ్లమని భారతదేశం కోరిన కొన్ని వారాల తర్వాత, ఇద్దరు భారతీయ జర్నలిస్టులను బీజింగ్‌కు తిరిగి రాకుండా చైనా నిషేధించింది, భారత్ కు చెందిన అన్షుమన్ మిశ్రా, అనంత్ కృష్ణన్ వీసాలు స్తంభించిపోయినందున వారు తిరిగి చైనాకు రావద్దనిఅక్కడి అధికారులు వారికి సమాచారం అందించారు.
జింగ్‌లోని ప్రభుత్వ ప్రసార భారతి ప్రతినిధి అన్షుమన్ మిశ్రా, ది హిందూ ప్రతినిధి అనంత్ కృష్ణన్‌లకు చైనా అధికారులు వీసాలు స్తంభింప చేయడంతో ఈ పరిస్థితి తలెత్తింది. మిశ్రా, కృష్ణన్ ఇద్దరూ వ్యక్తిగత కారణాలతో ఇటీవలే భారత్‌కు వచ్చారు.
బీజింగ్‌లో మిగిలి ఉన్న ఇద్దరు భారతీయ జర్నలిస్టులు - ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (పిటిఐ)కి చెందిన కెజెఎమ్ వర్మ, హిందుస్థాన్ టైమ్స్‌కు చెందిన సుతీర్థో పత్రనోబిస్ - వారు కొనసాగవచ్చని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులు చెప్పారు.
భారతదేశంలోని చైనీస్ జర్నలిస్టుల సంఖ్య ఏడేళ్ల క్రితం 14కి పెరిగింది. జూలై 2016లో, భారతదేశం జిన్హువా నుండి ముగ్గురు జర్నలిస్టులను బహిష్కరించింది, అందులో న్యూఢిల్లీ, ముంబైలోని సంస్థ ల్లో బ్యూరో చీఫ్‌లు ఉన్నారు, వారు తమ పాత్రికేయానికి మించిన కార్యకలాపాలకు పాల్పడినట్లు “సెక్యూరిటీ ఏజెన్సీల దృష్టికి” రావడంతో వారిని బహిష్కరించారు.
అప్పటి నుంచి భారత్‌లో చైనా జర్నలిస్టుల సంఖ్య తగ్గుతూ వస్తోంది. భారతదేశంలో పనిచేస్తున్న మరో చైనీస్ జర్నలిస్టు వీసా 2021లో పునరుద్ధరించబడలేదు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో వారిలో చాలా మంది భారతదేశాన్ని విడిచిపెట్టారు అప్పటి నుంచి వారి స్థానంలో ఎవరినీ నియామకాలు జరపలేదు. ప్రస్తుతం భారత్‌లో ఒక్క చైనా జర్నలిస్టు మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది.

-కేవి



# రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వాలు

**–సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు డిమాండ్స్**

**–యుద్ధ ప్రాతిపదికన మొక్కజొన్న మిర్చి పసుపు ధాన్యం కొనుగోలు చేయాలి**

**–అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి.**

**–చేతికందిన పంట నోటి కందకుండా పోతుంది రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.**

రంగం అంతా అతలాకుతలం అయిపోతుందని ఇవాళ పొలంలో పంట కోతకొచ్చి ఇంటికి వచ్చే క్రమంలో మిర్చి మొక్కజొన్న పసుపు మామిడి ఇతర వాణిజ్య ఆహార పంటలు ఏవైనా అసాధారణమైన రీతిలో రైతులు నష్టపోయిన పరిస్థితి ఉంది గత మార్చిలో 23 వేల హెక్టార్లో పంట నష్టపోయి ఉంటే ఇప్పటికీ కూడా నష్టపరిహారం ఇచ్చిన దాఖలాలు లేవు మొక్కజొన్న మనకు రెండవ పంటగా రాష్ట్రంలో అతి కీలకమైన వాణిజ్య పంటగా మొక్కజొన్న పంట ఉంది. అది ఫౌండ్రి ఫామ్ ఫీడ్ అయితే చేయటంలో ఆలస్యమైంది

గత సంవత్సరం కన్నా 9 హెక్టార్లలో అధిక పంట మొక్కజొన్న వేశారు గత సంవత్సరం రెండు లక్షల 592 హెక్టారుల్లో ఉంటే ఈ సంవత్సరం రెండు లక్షల 9 వేల 955 హెక్టార్లో మొక్కజొన్న వేశారు. అంటే ఈ సంవత్సరం దిగుబడి 17 లక్షల మెట్రిక్ టన్నులు కన్నా అధికంగా దిగుబడి వచ్చేటువంటి అవకాశం ఉంది. మరి మొక్కజొన్న మార్క్ ఫీడ్ కొని నిల్వ చేసిన కనీస లాభం వేసుకొని ఫీడ్ కొని అటు



**మంగళగిరి :** 66 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న మాత్రమే కొనుగోలు చేయాలనటం రైతులను మోసగించడమే అని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. మంగళగిరి సిపిఐ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో పదేపదే అధిక వర్షాలు అకాల వర్షాల వల్ల వ్యవసాయ

ఏంటి ఆక్వా రైతుల ఫీడ్ అయితే ఏంటి మొక్కజొన్న అత్యంత కీలకమైనది అలాంటి మొక్కజొన్న క్వింట 1962 ధర ఉంటే మార్కెట్లో 2400 దాకా పోయింది. ఈ వర్షాల కారణంగా మొక్కజొన్న కండెలు గింజలు కల్లాల్లో ఉన్నటువంటి వేల టన్నులు నష్టపోయింది రైతులు లబోదిబోమని అల్లాడిపోతున్నారు దానికి కారణం మార్క్ ఫీడ్ సకాలంలో కొనుగోలు చేయకపోవడం వల్ల మార్చి నెలలో ప్రభుత్వం టెక్నికల్గా జీవో ఇచ్చి ఆదేశాలు జారీ

ఆక్వా ఇటు ఫౌండరీకి వాళ్ళ అసోసియేషన్ ద్వారా ప్రభుత్వానికి అమ్మితే ప్రభుత్వాలకు లాభం వస్తుంది. అలా కాకుండా అదానికి అంబానీకి లేక మరో ప్రైవేట్ వ్యక్తులకు లక్షల టన్నులు నిల్వ పెట్టుకొని అవకాశం మోడీ ప్రభుత్వం కల్పించింది దానికి జగన్ ప్రభుత్వం తాళం వేస్తుంది ఆ తాళం వేయటం వల్ల ప్రవేటు వ్యాపారులు రైతుల్ని ఆక్వారైతుల్ని ఇటు ఫౌండరీ రైతులను పీల్చి పిప్పి చేసి వాళ్లేమో కోటీశ్వరులు అయిపోతున్నారు.

ఈ దశలో మంత్రి ఇచ్చిన ఆదేశాలనుసారంగా వచ్చేనెల నాలుగో తారీఖు దాకా అంటే నిన్న ఆరో తారీకు నుంచి నాలుగో తారీఖు లోపు కొననున్నారు. 66 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు మరి 17 లక్షల మెట్రిక్ టన్నులలో 66 వేల మెట్రిక్ టన్నులు అంటే ఎన్నో వంతు అంటే పావు వంతు ఉంటుంది. మరి మిగిలిన మొక్కజొన్నలన్నీ మన ప్రధానమంత్రి అతని స్నేహితులకు దేశమంతా లక్షల కోట్ల చదరపు అడుగులు గోడౌనులలో ఈ మొక్కజొన్న అంతా కొని నిల్వ పెట్టుకునే అంత అదా నీ అంబానీ వారి లాభాల కోసం ఈ జీవో ఇచ్చారా. రైతులను ఉద్ధరించడానికి జీవో ఇచ్చారా రాష్ట్ర వ్యవసాయ మంత్రిని అలాగే ఆర్థిక మంత్రిని ముఖ్యమంత్రిని సిపిఐ పార్టీ తరఫున తక్షణమే మార్చాలని అడుగుతున్నాం.

మా పార్టీ అంటే ఈ ప్రభుత్వానికి కోపం ఉండొచ్చు మేము ప్రభుత్వ మన్నల కోసం మేము ఆలోచించము ఎవరైతే దగా పడ్డా రైతులైనా పేదలైనన వారికోసం ఉంటాం అందువల్ల యుద్ధ ప్రాతిపదికన ఆ జీవోను మార్చాలని ఇచ్చిన 1026 కోట్లు కాకుండా అదనంగా ఇచ్చి దానికి కావాలంటే బ్యాంకుల నుంచి లోన్ ఇప్పించి రైతుల దగ్గర నుంచి చివరి గింజదాకా తడిసిన గింజతో పాటు పూర్తిగా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, ఆర్దల వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ 100వ జయంతి వేడుకలు

ది. 06.05.2023 శనివారం

కలకత్తా : కలకత్తా నగరంలోని హౌరా ప్రాంతంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు టిడిపి అధ్వర్యంలో నడుస్తున్న తెలుగు ప్రొఫెషనల్ వింగ్ ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిధులుగా మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమామహేశ్వరావు తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు తేజస్విని పొడపాటి , పి. సౌజన్య గార్లు హాజరయ్యారు.

ఎన్టీఆర్ జీవిత చరిత్ర ను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు సినీ ప్రముఖులు రాఘవేంద్రరావు ,చలసాని అశ్విని దత్ దృశ్య మాధ్యమం ద్వారా హాజరై అన్న గారితో ఉన్న సాన్నిహిత్యాన్ని పంచుకున్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు టీ.డి.జనార్ధన్ అన్న గొప్పతనాన్ని వివరించారు.

తెలుగు విద్యార్థి చాళుక్య అధ్వర్యంలో కలకత్తాలో నివసిస్తున్న తెలుగు విద్యార్థులు, ఎన్టీఆర్ అభిమానులు 250 మందికి పైన హాజరైయ్యారు.

## యజ్ఞం అనే పవిత్ర కార్యక్రమం జగన్మోహన్ రెడ్డిచే అభాసుపాలు

**–టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్**

మంగళగిరి: యజ్ఞం అనే పవిత్ర కార్యక్రమాన్ని కూడా జగన్మోహన్ రెడ్డి అభాసుపాలు చేస్తున్నారని టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హిందూ సాంప్రదాయాల్లో భార్య పక్కన లేకుండా ఎవరూ శుభకార్యాలు చేయరు.

హిందూ మతంపై కనీస గౌరవం, మర్యాదలు లేకుండా జగన్ వ్యవహరిస్తున్నారు. సర్వప్రాణకోటికి ఉపకారం చేయాలనే ఉద్దేశంతో యజ్ఞ, యాగాలు చేస్తారు. యజ్ఞాన్ని కూడా వైసీపీ నాయకులు రాజకీయం చేస్తున్నారు. తిరుమల పుణ్యక్షేత్రంలో శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించడానికి చంద్రబాబునాయుడు సతీసమేతంగా వెళితే... జగన్ ఒక్కరే వెళ్లారు. హిందువుల పద్ధతులకు తిలోదకాలు పలికారు. భార్యాసమేతంగా చేస్తేనే దానికి ఫలితం. ఈ నాలుగు సంవత్సరాల్లో 4 సార్లు పట్టు వస్త్రాలు ఇవ్వడానికి సతీ సమేతంగా వెళితే ఒక్కసారికూడా సతీసమేతంగా వెళ్లలేదు. ఒంటిమిట్టలో రాములవారి కల్యాణోత్సవంలో ఒక్కసారి కూడా జగన్ తన భార్యాసమేతంగా వెళ్లలేదు.

### మణిపూర్ లో తెలుగు విద్యార్థులను కాపాడడంలో ఏపీ ప్రభుత్వం విఫలం

**- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు**

మణిపూర్ లో ఉన్న తెలుగు విద్యార్థులను ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గం. అక్రమ కేసులు పెట్టడంపై ఉన్న శ్రద్ధ విద్యార్థులను కాపాడటంలో లేదు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తెలుగు వారి సంక్షేమం కోసం కృషి చేస్తుంది. వైసిపి మాత్రం అవినీతి సంపాదన, అక్రమ కేసులే ప్రధాన అజెండాగా మలుచుకుంది. తెలుగు విద్యార్థుల సమస్యలు మీకు పట్టవా? రంగులు వేయటం కోసం, పార్టీ ప్రచారం కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు గాని ఆపదలో ఉన్న విద్యార్థులను ఆదుకోరా? ప్రత్యేక విమానాల్లో తిరిగే ముఖ్యమంత్రి మణిపాల్ లో ఉన్న తెలుగు విద్యార్థులను తీసుకొచ్చేందుకు ఒక ప్రత్యేక విమానం ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు.

Visist us at rajadhanivartalu.com




# ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపి నేతల మీడియా సమావేశం(07.05.2023)

**–పాణ్యం శాసనసభ్యుడు రాంభూపాల్ రెడ్డి అవినీతికి అంతు లేకుండా పోయింది.**

**– కర్నూలు టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నాయకులు**

**–నంద్యాల టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు గౌరు వెంకట్ రెడ్డి**

**నంద్యాల :** పాణ్యం శాసనసభ్యులు రాంభూపాల్ రెడ్డి అవినీతికి అంతే లేకుండా పోయిందని తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు గౌరు వెంకట్ రెడ్డి విమర్శించారు. కర్నూలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో ఉద్యోగస్థులకు సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ రద్దు చేయలేదు. అందుకే లోకేశ్ జగన్ ను కంత్రీ అన్నారు. అందులో తప్పేమీ లేదు. ప్రతి సంవత్సరం జాబ్ కేలండర్ ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. జగన్ పాదయాత్రలో ఎనేక రకాల హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకు ముఖ్యమంత్రిని కంత్రి అనాల్సి వచ్చింది. ఈ నాలుగు సంవత్సరాల్లో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదు. కర్నూలు జిల్లాలో అభివృద్ధిపై బహిరంగ చర్చకు రెడీ. శాసనసభ్యుడు రాంభూపాల్ రెడ్డి జిల్లాలోని 554 వక్ఫ్ బోర్డు స్థలాలు వారికి హ్యాండోవర్ చేయకుండా వేధిస్తున్నారు. కర్నూలు చుట్టపక్కల భూములపై, వక్ఫ్ బోర్డు ఆస్తులపై, కొండలపై, ప్రైవేటు స్థలాలపై ముఖ్యమంత్రి జగన్ కు . పాణ్యం నియోజకవర్గంలో జగన్ సంపాదన ఎంతో అందరికీ తెలుసు. వక్ఫ్ బోర్డువారు తమ ఆస్తులకు రక్షణా గోడ కావాలని అడుగుతున్నారు. ప్రభుత్వానికి చేతనైతే కాంపౌండ్ వాల్ నిర్మించి ఇవ్వాలి. 2006లో వెంకటశివసాయి అనే ఒక వెంచర్ వేశారు. 150 మంది చిన్న చిన్న ఉద్యోగస్థులు ప్లాట్లు కొనుగోలు చేశారు. వారిని ఇబ్బంది పెట్టారు. ఎమ్మార్వోపై ఒత్తిడి తెచ్చారు. జగన్నాదగట్టు నుండి మైనింగ్ అధికారుల అనుమతి లేకుండా అక్రమంగా మట్టి తవ్వి గ్రావెల్ ని తరలిస్తున్నారని టీడీపీ నాయకులు పర్యవేక్షించబోతే అడ్డుకున్నారు. వైసీపీ నాయకుడు దస్తగిరి రెడ్డి దౌర్జన్యాలు అధికమయ్యాయి. కరప్షన్ రాంభూపాల్ రెడ్డి ఇదిగో నీ అవినీతి చిట్టా మా వద్ద ఉంది బయటపెడతాం..

ధూపార్ దగ్గర రాంభూపాల్ రెడ్డి చేయని అక్రమాలు లేవు. కాంగ్రెస్ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ముజఫర్ నగర్ వాసులకు 400 మందికి 4 ఎకరాల్లో పట్టాలు ఇచ్చారు. పట్టాలైతే ఇచ్చారు గానీ భూములు మాయమయ్యాయి. ఆ భూములను తన బినామీలకు అంటగట్టారు. కేవలం తన చెంచాలకు మేలు చేకూరుస్తున్నారు. పోలీసు అధికారుల సహకారంతో ప్రస్తుతం చెలరేగిపోతున్నారు. ఆయన అవినీతి గురించి బుక్కులు రాయొచ్చు. ఫోన్ ల లో అధికారులను బెదిరిస్తుంటాడు. ఎక్కడ ఖాళీ జాగా కనిపిస్తే చాలా అక్కడ వైసీపీ జండా పాటేస్తారు. గాలి డబ్బులు తినేదెవరంటే రాంభూపాల్ రెడ్డి అని ఎవరిని అడిగినా చెబుతారు. తాము టీడీపీ హయాంలో 600 కోట్లతో కర్నూలు కార్పొరేషన్ ను అభివృద్ధి పరచాం. కబ్జాదారులు లేకుండా చేశాం. ప్రస్తుతం స్థలాలు, పొలాలు లాక్కున్నారు. పార్కులను కూడా కబ్జా చేశారు. గతంలో ఎన్ని పార్కులున్నాయి? ప్రస్తుతం ఎన్ని పార్కులున్నాయి లెక్క చెప్పాలి. నిజనిర్ధారణ కమిటీ వేస్తే అంతా బయటికి వస్తుంది.

**మాజీ ఎమ్మెల్యే గౌతు చరితా రెడ్డి మాట్లాడుతూ...**

రాష్ట్రాన్ని ఏం అభివృద్ధి పరచారని మాట్లాడుతారు? కర్నూలు లోని 16 వార్డులలోనూ ఏ ఒక్క వార్డులో కూడా అభివృద్ధి లేదు. చంద్రబాబు హయాంలో మురికికాలువలు, వీధి లైట్లు లాంటి మౌలిక సదుపాయాలు కల్పించారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ముజఫర్ నగర్ లో రైతు బజార్ పనులు ప్రారంభిస్తే దాన్ని వైసీపీ ప్రభుత్వం ఇంతవరకు పూర్తి చేయలేకపోయింది. చంద్రబాబునాయుడు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి పనిచేశారు. రాష్ట్రానికి సాగునీటి ప్రాజెక్టులు తెచ్చి అభివృద్ధిపరచారు. నేడు నోరుందని నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు. నోటిని అదుపులో ఉంచుకోని మాట్లాడాల్సిందిగా హెచ్చరిస్తున్నాం.

**మాజీ జడ్పీ ఛైర్మన్ మల్లెల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ...**

పెద్దపాడు గ్రామంలో జరిగిన యువగళం బహిరంగ సభను చూసి ఎమ్మెల్యే రాంభూపాల్ రెడ్డికి లాగు తడిసినట్లుంది. ఆయన మాట్లాడే మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది. భూపాల్ రెడ్డి అంటేనే కబ్జాకోరు అని పేరుంది. లోకేశ్ గురించి మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి. ఎస్ఆర్బీసీ రైతుల దగ్గర డబ్బులు వసూలు చేసిన విషయం వాస్తవంకాదా? పాణ్యం నియోజకవ్గంలో రాంభూపాల్ రెడ్డి అనినితి గురించి ముఖ్యమంత్రికి లేఖ రాశాను. రాబోయే రోజుల్లో రాంభూపాల్ రెడ్డిని తుంగభద్ర నదిలో వేసి తొక్కడం ఖాయం.

**కొడుమూరు టీడీపీ ఇన్ ఛార్జ్ ఆర్ కే పోగు ప్రభాకర్ మాట్లాడుతూ...**

కర్నూలులో హోరెత్తుతున్న యువగళం ను చూసి వైసీపీ నాయకులకు భయం పట్టుకుంది. నారా లోకేశ్ పాదయాత్రకు జనం జననీరాజనాలు పలుకుతున్నారు. యువనేతతో కలిసి కదం తొక్కుతున్న ప్రభంజనం అంతా ఇంతా కాదు. రహదారుల వెంట దండు కట్టిన వృద్ధులు, యువత, మహిళలు చూస్తుంటే వైసీపీ నాయకులకు బెంబేలెత్తుతోంది. అన్ని వర్గాల సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. అందరికీ టీడీపీ అండగా ఉంటుందని నారా లోకేశ్ భరోసా ఇస్తున్నారు.

ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లుడుతూ...

వైసీపీ నాలుగేళ్ళ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ఏంటో రాంభూపాల్ రెడ్డి, మేయర్ రామయ్య లు చెప్పాలి. గ్రామాల్లో నిజంగా అభివృద్ధి జరిగేతే గడప గడపకు వెళ్లిన వైసీపీ నేతలపై ప్రజలు చెప్పు లెందుకు విసురుతున్నారు ? పంచాయతీల నిధులు దారి మళ్లి%శీ%చడం తప్ప గ్రామాల్లో మీరు చేసిన అభివృద్ధి ఏంటి? దళితుల భూములు గుంజుకున్న నీకు లోకేశ్ గురించి మాట్లాడే నైతిక విలువ లేదు. దోచుకో, పంచుకో, తినుకో అనేది జగన్ రెడ్డి సిద్ధాంతం.

**మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ...**

అధికారంలోకి వచ్చినప్పటినుంచీ పేదల్ని దోచుకుంటున్న జగన్, రాజధానిలో పేదలకు ఇళ్లస్థలాలని కుట్రరాజకీయాలకు తెరలేపాడు. చంద్రబాబు రాజధానిలో పేదలకోసం 2,500ఎకరాలు కేటాయించి, 5024 టిడ్కోఇళ్లు నిర్మిస్తే, వాటిని పేదలకు ఇవ్వని జగన్, వారికి ఇళ్లపట్టాలిస్తాడా?

జగన్ కు పేదలపై ఏమాత్రం ప్రేమ లేదు. వెంటనే ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి, మేయర్ రామయ్యలు వారు మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలి.




## అన్న కాంటీన్ నందు భోజనం

మంగళగిరి : మంగళగిరి పట్టణం లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ వద్ద, ప్రజలకు 331 వ రోజు భోజనం అందజేశారు. అలాగే నిడదవోలు నాగేశ్వర రావు , సత్య దంపతుల పెళ్లిరోజు సందర్భంగా (హైదరాబాద్), వారి సహకారం తో అన్న కాంటీన్ నందు భోజనం అందజేశారు

### వైసీపీ పాలనలో అభివృద్ధి జరిగితే గడప గడపకు వెళు_న్న వైసీపీ నేతలపై ప్రజలు చెప్పులెందుకు విసురుతున్నారు ?

– పేదల భూములు కబ్జా చేసిన మంత్రి ఉషశ్రీ చరణ్ చంద్రబాబు నాయుడుని విమర్శించడం సిగ్గుచేటు

– వంగలపూడి అనిత

వైసీపీ నాలుగేళ్ళ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ఏంటో మంత్రి ఉష శ్రీ చరణ్ చెప్పాలి.గ్రామాల్లో నిజంగా అభివృద్ధి జరిగేతే గడప గడపకు వెళ్లిన వైసీపీ నేతలపై ప్రజలు చెప్పు లెందుకు విసురుతున్నారు ?

పంచాయతీల నిధులు దారి మళ్లి%శీ%చడం తప్ప గ్రామాల్లో మీరు చేసిన అభివృద్ధి ఏంటి?కళ్యాణదుర్గంలో దళితుల భూములు గుంజుకున్న నీకు చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడే నైతిక విలువ లేదు. దోచుకో, పంచుకో, తినుకో అనేది జగన్ రెడ్డి సిద్ధాంతం. తన అవలక్షణాలను ఎదుటి వారిపై రుద్దటంలో జగన్ సమర్థుడు. ఎన్నికలముందు స్టంట్లు వేయడం, బాబాయిని చంపి ఇంటి ముందు టెంట్ వేయడం వైసీపీకే అలవాటు.

వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలవదని ఉష శ్రీ చరణ్ కి ముందే తెలుసు, వైసీపీని వీడే మంత్రుల జాబితాలో ఉషశ్రీ చరణ్ ముందు వరుసలో ఉన్నారు.

## దామోదరం సంజీవయ్య వర్ధంతి సందర్భంగా..

భారతదేశంలో అతి పిన్న వయస్సులోనే కేంద్ర మంత్రిగా, ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, సామాజిక వేత్తగా కాపులను బీసీ ల్లో చేర్చిన ఆదర్శమూర్తి గా , మొట్టమొదటి సారిగా వృద్దాప్య పెన్ షన్లు. ప్రవేశ పెట్టిన సీఎం గా , వ్యవసాయ ఆదారిత ప్రాజెక్టులు, గాజుల దిన్నెల,పులిచింతల, వంశదార ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి వాటి నిర్మాణానికి దోహదం చేసిన రైతు పక్షపాతిగా దామోదరం సంజీవయ్య గారికి కీర్తి దక్కుతుంది... లంచాలు ఇవ్వకుండా దేశంలోనే ఏ.సి.బి లాంటి అవినీతి నిరోధక శాఖను స్టాపించిన ఘనత కూడ సంజీవయ్య గారికే దక్కుతుంది... ఏనాడు మానవీయ కోణాన్ని మరవకుండా ముఖ్యమంత్రి పదవి కే వన్నె తెచ్చిన ఘనత దళిత సింహం, అసలు సిసలు అంబేద్కర్ గారి వారసుడు దామోదరం సంజీవయ్య గారికే దక్కింది...

-విజయవాడ సెంట్రల్ SC విభాగం..



**ప్రభుత్వ స్కూల్ లో చదివి స్టేట్ టాపర్ గా నిలిచిన 10 వ తరగతి విద్యార్ధిని...**

**10వ తరగతి ఫలితాల్లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ టాపర్ గా నిలిచిన డా.బీ.ఆర్.అంబేద్కర్ గురుకులాల విద్యార్ధిని దడాల జ్యోత్స్న..**

**డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల, కాకినాడ జిల్లా పీ.వెంకటాపురం విద్యార్థిని దడాల జ్యోత్స్న 10వ తరగతి పరీక్షలలో అత్యంత ప్రతిభను కనబరిచి 589/600 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రధమ స్థానంలో నిలిచింది.**

## రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారు...



**- స్కీములన్నీ స్కాముల కోసమే.**

**- సీఎం జగన్ పాలనలో వైసీపీ నాయకులు ఆకాశమే హద్దుగా అవినీతి చేస్తున్నారు.**

**- వైసీపీ ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ఒకరికి మించి ఒకరు పోటీపడి ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారు.**

**- ప్రతి పనికి ఒక రేటు పెడుతూ అవినీతి జలగల్లా మారిపోయారు.-రాష్ట్రంలో ఇప్పటికే రెండున్నర లక్షల కోట్ల రూపాయల అవినీతి జరిగింది.**

**-నివాసానికి ఉపయోగం లేని భూములు కొని జగనన్న కాలనీల పేరుతో పదివేల కోట్ల రూపాయలు దోపిడీ చేశారు.**

**-మద్యం ఇసక పాలసీల ద్వారా వేలకోట్ల రూపాయల దోపిడి.**

విజయవాడ : జనసేన పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ గారి ఆధ్వర్యంలో ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వ 28 వ రోజు కార్యక్రమం 38 వ డివిజన్ అధ్యక్షులు తమ్మిన లీలా కరుణాకర్ ఆధ్వర్యంలో పున్నమి ఘాట్, కరకట్ట వద్దనుండి ప్రారంభించి 38 వడివిజన్ లోని పలు ప్రాంతాల్లో పర్యటించడం జరిగింది. పోతిన. మహేష్ ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ జనసేన పార్టీ మేనిఫెస్టోలోని అంశాలను వైసిపి పార్టీలోని లోపాలను ప్రతి ఒక్కరికి తెలియజేశారు.

## మహా మానవతామూర్తి గౌతమ బుద్ధుని 2585 వ జయంతి ! సందర్భంగా మీకోసం

MAY 5th...

1. బాల్యంలోనే బాణం దెబ్బకు విలవిల లాడిన పావురమును కట్టు కట్టి కాపాడినవాడు!
2. బాణంతో కొట్టిన వాడిది కాదు, కాపాడిన వాడిదే పక్షి అని రాజ సభలో నిరూపించిన వాడు!
3. రెండు రాజ్యాల మధ్య నదీజలాల వివాదాన్ని చర్చల ద్వారా పరిష్కరించిన వాడు!
4. మానవ కళ్యాణానికి భార్యా బిడ్డలను వదిలి మహాభినిష్క్రమణ చేసిన వాడు!
5. తమను వదిలి వెళుతున్నందుకు రధసారధి చెన్నుడితో పాటు అశ్వం కంథకను కూడా ఏడ్పించిన వాడు!
6. పెంచిన తల్లి గౌతమి పేరునే తన పేరుగా చేసుకున్న వాడు!
7. తాను జ్ఞానం పొందిన బోధి వృక్షం గుర్తు వచ్చేలా పేరు స్థిరపడిన వాడు!
8. తనను ధిక్కరించి వెళ్ళిన వారినే తన బోధనలతో శిష్యులుగా చేసుకున్న వాడు!
9. గజదొంగ అంగులీ మాలుడి మనసు మార్చి తన అనుచరుడిగా చేసుకున్న వాడు!
10. ఆనాటి విశ్వ సుందరి, రాజ నర్తకి, గణిక వృత్తిలో వున్న "ఆమ్రపాలి"నిని బౌద్ద బిక్షుణిగా మార్చిన వాడు!
11. గృహస్తులు శాఖాహార లేదా మాంసాహారం ఏది పెట్టినప్పటికీ భిక్షువులు తిరస్కరించ కూడదని చెప్పిన వాడు!
12. గృహస్తుడు పెట్టిన కుళ్ళిన భిక్ష వలన తాను మరణ శయ్యపైన వున్నప్పటికీ ఆ గృహస్తుని ఏమీ అనరాదని తన శిష్యులను ఆదేశించిన వాడు!
13. తాను చెప్పిన కార్య- కారణ, అనిత్య, అనాత్మ , ప్రతీత సముత్పాద సిద్ధాంతాలను ప్రజా ఉద్యమ దృక్పథంతో విశాల ప్రజా రాశులకు చేర్చినవాడు!
14. తనకంటే ముందు చార్వాక , లోకాయతులు చెప్పిన హేతువాద ఆలోచనా ధారకు ప్రజా ఉద్యమ స్వరూప మిచ్చిన వాడు!
15. త్రిరత్నాలను, పంచశీలను , అష్టాంగ మార్గమును బోధించిన వాడు!
16. క్షురక వృత్తి దారుడయిన ఉపాలికి , చర్మ కారుడయిన సునీతుడికి బౌద్ద దీక్షను ఇచ్చి , స్వయం కృషితో వారు ఉన్నత స్తానం ఎదగటానికి కారణం అయినవాడు!



17. బౌద్ద సంఘంలో మహిళలను చేర్చుకోవటమే గాక బౌద్ద బిక్షుణీ సంఘాన్ని ఏర్పరచి, వారికి తగిన గౌరవ స్థానాన్ని కల్పించిన వాడు! మన దేశంలో మొదటి మహిళా సంఘ నిర్మాత అయినవాడు!
18. కులాన్ని- వర్ణాశ్రమ ధర్మాలను నిరశించటమే గాక అన్ని కులాల వారిని తన అనుచరులుగా చేసుకున్న వాడు!
19. బౌద్ద దీక్షలో ప్రథముడు ఏ కులం వారు అయినప్పటికీ తర్వాత వచ్చిన వారు ప్రథములను గౌరవించే గురు సంప్రదాయాన్ని ఏర్పరిచిన వాడు!
20. భార్యా , పిల్లలను, తల్లి దండ్రులను తన బోధనలను అనుసరించే వారుగా చేసుకున్న వాడు!
21. ఆసియా జ్యోతిగా వెలుగొందిన వాడు!
22. బాబా సాహెబ్ అంబేద్కర్ తన సిద్దాంతాలకు మూల పురుషుడిగా చెప్పబడిన వాడు!
23. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగ రచనకు ప్రేరణ అయిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందించిన వాడు!
24. వేమన , గురజాడ, గుర్రం జాషువా, గాంధీ, నెహ్రూలపైన , ప్రపంచ ప్రఖ్యాత సైంటిస్ట్ ఐన్ స్టీన్ పైన విశేష ప్రభావం చూపిన వాడు!
25. మతాన్ని నల్లమందుగా భావించిన కారల్ మార్క్స్ చే గౌరవించ బడిన మన దేశ మహనీయుడు!
26. ప్రఖ్యాత మార్క్సిస్ట్ రచయిత అయిన రాహల్ సాంకృత్యాయన్ తన రచనలకు ప్రేరణగా తీసుకోబడినవాడు!
27. మహా వీరుడు అయిన చండాశోకుని ధర్మమూర్తిగా శాంతాశోకుడుగా మార్చినవాడు!
28. పూర్వజన్మ, పునర్జన్మ లను , వర్ణాశ్రమ ధర్మాలను బలపరిచే కర్మ సిద్ధాంతాలను నమ్మవద్దని చెప్పినవాడు!
29. తన బోధనలను ప్రజలలో వుండి , ప్రజల తిండితిని , ప్రజలపై ఆధారపడి పని చేసే ప్రజా ఉద్యమ దృక్పథం ఏర్పరచి దానికి నియమ నిబంధనలు ఏర్పరచిన వాడు!
30. తన జననం, జ్ఞానోదయం, మహాపరి నిర్యాణం ఒకే రోజు , వైశాఖ పూర్ణిమ రోజునే జరిగినవాడు!
31. తన జీవిత మంతా వనాలలోను ప్రజల మధ్య బోధనలు చేస్తూ గడిపిన వాడు !
32. ప్రకృతిని ప్రేమించిన వాడు, ప్రకృతి రక్షణ కోరిన వాడు!
33. ప్రజల భాషలోనే తన బోధనలు చేసిన వాడు!
34. దేవుడు లేదని చెప్పినవాడు స్వయం శక్తిపై నమ్మకం ఉంచాలని చెప్పినవాడు!
35. సత్య నిరూపణ కోసం ఎవరి నయినా ధిక్కరించమన్నది, తాను చెప్పిన దానిని కూడా తప్పని భావిస్తే తిరస్కరించమని, ప్రతి దానిని నిరూపణ చేసుకోకుండా ఆచరించ వద్దని చెప్పినవాడు!
36. నిరంతర చలనం - నిరంతర మార్పు గురించి 2500 సంవత్సరాల నాడే చెప్పినవాడు!
37. ఇలాంటివి ఇంకా ఎన్నో చెప్పిన వాడు, 84 వేల ప్రవచనాలు చేసిన వాడు!

ఎవరు?

**ఎవరా మహనీయుడు!**

అతడే సిద్దార్థుడు, అతడే గౌతముడు
అతడే బుద్ధుడు, అతడే సిద్దార్థ గౌతముడు
అతడే గౌతమ బుద్ధుడు
నమో బుద్ధాయ ! నమో బుద్ధాయ ! నమో బుద్ధాయ!

## కొంచెం తాగినా తిప్పలే..కొత్త అధ్యయనాల్లో వాస్తవాలు

**- కొంచెం మందు పుచ్చుకుంటే ఆరోగ్యానికి ధోకా ఉండదని ఇప్పటివరకు చెప్పుకున్నవన్నీ తప్పే అని కొత్త అధ్యయయనాలు చెబుతున్నాయి.**

హెల్త్ కాన్సియస్ ఉన్నవారంతా ఇకపై ఆల్కహాల్ కు దూరంగా ఉంటేనే మంచిది. కొంచెం తాగడం వల్ల కొంచెమే ఆరోగ్య దెబ్బతింటుంది అంటే అనారోగ్య బారిన పడబోమని కాదని టాటా మెమోరియల్ సెంటర్ లోని సెంటర్ ఫర్ కేన్సర్ ఎపిడమోలజీ డిప్యూటీ డాక్టర్. పంకజ్ చదుర్వేది చెబుతున్నారు. ముఖ్య విశయం ఏమంటే ప్రతిరోజు కొద్దిగా ఆల్కహాలు తీసుకుంటే ఆరోగ్యం బాగుంటుందనే అపోహ వీడాలన్నారు. ఒకే ఒక ఊరట ఏమంటే తక్కువ తాగిన వారు ఆరోగ్య భంగానికి గురయినప్పటికీ అకాల మృత్యువుకు గురయ్యే అవకాశాలు తక్కువని ఆ నివేదిక తెలిపింది.

**వివరాల్లోకి వెళితే..**

నలభై ఏళ్లుగా చేపట్టిన అధ్యయనాల ప్రకారం 25 గ్రాముల అల్కహాలును ఒక మహిళ తీసుకుంటే దానిలో 1.5 ఔన్సుల డిస్టిల్డ్ స్పిరిట్ ఉంటుంది. 12 ఔన్సుల బీర్లు రెండు, లేదా 5 ఔన్సుల వైన్ తీసుకుంటే పురుషుల్లో ఆరోగ్యం రిస్క్ లోకి వెళుతుంది. 45గ్రాముల ఆల్కహాలు రోజూ తీసుకుంటే ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం పడుతుందని 5 లక్షలమందిపై పరిశోధన చేసి తెలుసుకున్నట్లు అధ్యయనం తెలిపింది. ఇదివరలో చెప్పినట్లు అప్పుడప్పుడూ తాగినా, లేదా కొద్ది మొత్తంలో తాగినా ఆరోగ్య సమస్యలు రావనడానికి కొత్త అధ్యయనాలు ఒప్పుకోలేదు. తాగేవారే ఎక్కువ ఆరోగ్యంగా ఉన్నట్లు కనిపించినప్పటికీ రాను రాను వారి ఆరోగ్యం క్షీణిస్తుందని కెనడా ఇన్ స్టిట్యూట్ ఫర్ సబ్ స్టెన్స్ యూజ్ రీసెర్చ్ రిపోర్టు తెలిపింది. అప్పుడప్పుడు కొద్దికొద్దిగా ఆల్కహాలు తీసుకొని చక్కగా ఎక్సర్ సైజులు చేస్తూ, ఊబకాయం లేకుండా ఉన్న వారిలో కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని నివేదికలు స్పష్టం చేశాయి. టాటా మెమోరియల్ సెంటర్ కేన్సర్ ఎపిడమోలజీ, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పంకజ్ చదుర్వేది మాట్లాడుతూ నాకు తెలిసి ఏళ్ల తరబడి అనేక వ్యాసాలు, రిపోర్టుల తక్కువ మోతాదులో మందు పుచ్చుకుంటే ఆరోగ్యానికి హాని ఉండదని అనేక సార్లు చదివినప్పటికీ అటువంటి దేమీ లేదని నూతన అధ్యయనాల్లో తేలిందన్నారు.

నిజానికి ఆరోగ్య సమస్యలు తలెత్త కూడదంటే ఆల్కహాలు జోలికి వెళ్లకపోవడమే మంచిదంటున్నారు. తక్కువ తాగడం, అప్పుడప్పుడు తాగడం వల్ల ఆరోగ్యంగా ఉ ండవచ్చని అనుకోవడం భ్రమే అంటున్నారు. ఆల్కహాలు సేవించడం వల్ల నోటి, గొంతు, లివర్, ఈసోఫేగస్, (అన్నవాహిక) బ్రెస్ట్ కేన్సర్ల (రొమ్ముకేన్సర్) బారిని పడతారని, అలాగే మరొకరిపై ఆధారపడే మనస్తత్వం అలవడుతుందని, మూర్చ, ఫిట్స్ తోపాటు ఇతర మానసిక సమస్యలు తలెత్తుతాయన్నారు. దక్షిణ మధ్య ఆసియాలో మూడొంతుల కేన్సర్ కు ఆల్కహాలే కారణమని ప్రస్తుత అధ్యయనాలు చెబుతున్నాయి. భారత దేశంలో రాను రాను ఆల్కహాలు తాగే అలవాటు ఎక్కువవుతుందని అధ్యయన కారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆల్కహాలు తాగేవారిలో వ్యంధత్యం ఎక్కువగా ఉ ందని దీనిపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉండగా, మీడియాలో వాటిని ప్రోత్సహించే విధంగా ప్రకటనలు రావడం దురదృష్ట కరమని డాక్టర్ పంకజ్ చదుర్వేది అన్నారు. ఆల్కహాలు సీసాలపై గ్రాఫిక్స్ తో కూడిన వార్నింగ్ (హెచ్చరికలు) ప్రింటు చేయడం ద్వారా చదువుతో సంబంధం లేకుండా అందరూ జాగ్రత్త పడతారని తద్వారా మంచి ఫలితం ఉ ంటుందని ఆయన అభిప్రాయ పడ్డారు.

తక్కువ మోతాదులో మందు పుచ్చుకునేవారి ఆరోగ్యంపై డిబేట్లు జరిగితే ఆరోగ్యం పై జాగ్రత్త వహిస్తారని, అయితే తాగుబోతులకు ప్రాణాపాయం ఎక్కువగా ఉంటుందన్నారు. ఆల్కహాలతో వచ్చే అనారోగ్యాలు, ఆరోగ్యాలు తీసుకునే వ్యక్తుల శారీరక, మానసిక స్తితిని బట్టి ఉంటాయని, వాటిలో ముఖ్యమైనది వయస్సు, లింగం, అప్పటికే వారికున్న ఆరోగ్య సమస్యలు, జీన్ల తో ముడిపడి ఉంటాయని ఓక్లా లోని ఫార్టిస్ ఎస్కర్ట్ హార్టు ఇన్ స్టిట్యూట్ లోని ఇంటర్ వెన్షల్ కార్డియాలజీ ప్రిన్సిపల్ డైరెక్టర్ డాక్టర్. నిషిత్ చంద్ర చెప్పారు.

రక్తం చిక్కబడితే కొంచెం మోతాదులో బ్రాంది తీసుకోమని డాక్టర్లు సలహా ఇస్తారన్నదానిపై బెంగళూరు మణిపాల్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సునీల్ మాట్లాడుతూ ఎలాంటి పరిస్థితుల్లోనూ గుండె డాక్టర్లు ఎవరూ ఆల్కహాలును ప్రోత్సహించరన్నారు. మహిళలు రోజుకు ఒక ఔన్సు, పురుషులు రెండు ఔన్సులు తీసుకోవచ్చన్న అమెరికా గైడ్ లైన్లు తప్పని తేలిందని, కాబట్టి ఆల్కహాలుకు దూరంగా ఉండటమే బెస్ట్ అని చెబుతున్నారు. ఈ ఏడాది జనవరిలో వరల్డ్ హెల్త్ఆర్గనైజేషన్ (డబ్ల్యు హెచ్ వో ) ఒక నివేదికను ప్రచురిస్తూ, ఇంత మోతాదులో తాగితే ఆరోగ్య ప్రమాదం లేదన్న గణాంకాలేవీ లేవని, అందువల్ల ఆల్కహాలును ఏ మాత్రం తీసుకోకపోవడమే ఉ త్తమం అని తెలిపింది.

**ఆల్కహాలు విషతుల్యం**

ఆల్కహాలు విషతుల్యం, అది మానసిక ఉ ద్వేగాలను పెంచుతుంది. అంతేకాకుండా స్వతంత్రత కోల్పోయి, మరొకరిపై ఆధారపడే విధంగా చేస్తుందని దశాబ్దం క్రిందటే అంతర్జాతీయ కేన్సర్ రీసెర్చ్ ఏజెన్సీ తెలిపింది. ఆస్బెస్టాస్, రేడియేషన్, పొగాకు కేన్సర్ కారకాలైతే, ఆల్కహాలు ఏడు రకాలైన కేన్సర్లను కలిగిస్తుంది. దానిలో పేగు , బ్రెస్ట్ కేన్సర్ ముఖ్యమైనవి. ఆల్కహాలులో ఉండే ఇథనాల్ శరీరం లోని బయోలాజికల్ మెకానిజంను దెబ్బతీసి కేన్సర్ కారకాలను పెంపొందిస్తుందని, ఎంత నాణ్యమైన, ఖరీదైన ఆల్కహాలయినప్పటికీ దీనిలో తేడా ఉండబోదని పరిశోధకులు చెబుతున్నారు. యూరప్ లో సగం మంది కేన్సర్ బారిన పడినవారు తక్కువ మోతాదులో ఆల్కాహాలు తీసుకున్నవారేనని ( వారానికి 1.5 లీటర్ల వైన్ లేద 3.5 లీటర్ల బీయర్ , 450 మిల్లీ లీటర్ల స్పిరిట్ ) తీసుకున్నవారేనన్నారు. మహిళల్లో బ్రెస్ట్ కేన్సర్ రావడానికి కారణం ఆల్కహాలేనని, యురోపియన్ యూనియన్ లో అనేక మంది మహిళలు ఈ మహమ్మారితో మృత్యువాత పడుతున్నారని డబ్ల్యు హెచ్ వో తెలిపింది.

-కేవి


# RAJADHNI CLASSFIED Ad. Call
## 9440662699 rajadhanivartalu.com

### విద్య

- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్ మంగళగిరి, 08645-246878
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి, 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్ మంగళగిరి, 94930657
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ ఏపీ నీరుకొండ 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు 0863-2370444
- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు 0863-2119726

■ జెమ్స్ స్కూల్
సిబియస్ఇ బోర్డు అఫిలియేటెడ్ న్యూఢిల్లీ : 130492, డోర్ నెంబర్:145 ఆర్టిపిడికె టౌన్షిప్, ఆపోజిట్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, కాజా గ్రామం, మంగళగిరి మండల్, గుంటూరు-522510 , ఆంధ్రప్రదేశ్
అడ్మిషన్స్ కాంటాక్ట్ : 9666256666
ఫ్రంట్ ఆఫీస్ నెంబర్ : 9666436666
ఇమెయిల్: info.guntur@gemspublicschools.co.in
వెబ్ : gemspublicschool-guntur.co.in
ఫేస్బుక్ : @gpsguntur

### హాస్పిటల్స్

- అష్రఫ్ మెటర్నిటీ, ఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ డా.యం.ఎ.రెహమాన్, విజయవాడ 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాధ్, 9032990138
- **సాగర్ బోర్ వెల్స్** ప్రో.మల్లవరపు రమేష్ బాబు మంగళగిరి 981075683,652246869
- డా. రహీమ్ బాషా హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, 87902 27564
- శాస్త్రి బామ్, ఆయుర్, మంగళగిరి 7999959999
- నుఫేస్ క్లినిక్, డాక్టర్ మెహబూబ్ షేక్ 9849122788
- ఎ.ఏసుబాబు, న్యూసిటీ లింబ్ సెంటర్, గుంటూరు, 9951066705

### సంస్థలు / విక్రేతలు

- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్, 9908188454
- వీడియో షూటింగ్, హరీష్, 9666643567
- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్, నవీన్ 6305479394
- గాలిసా రియల్ ఎస్టేట్ అమరావతి, 7288851163
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- ఈకామర్స్ కన్సల్టింగ్, నవీన్, 9008640610
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్,9394139239, 8143444459
- ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్ ,మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వేలియన్సు కంపెనీ,మంగళగిరి 040-40038590
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి 8004252422
- చైతన్య జి.జి బ్యాంక్ రాయపూడి, గుంటూరు జిల్లా, 08645-244266
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్ ,తాడేపల్లి 0863-2340678
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ ,మాస్క్, 001-2489965595
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్, మంగళగిరి, 9959308664
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్ , మంగళగిరి, 08645-234002
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు, మంగళగిరి 789998999
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ 08645-275239
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్, మంగళగిరి 994860855
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ 7793903754, digitalexponents.in
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220,9989229799
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306

### ధార్మిక సంస్థలు

- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం, 0891-2763332
- యస్.బాలాజీ గుప్తా, అధ్యక్షులు, గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం, 9848129054

### వివాహ వేదికలు

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పొస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613

- **Apartment for Sale**
Sri Vallabha Heights,Devapuram 1st line, Guntur town, Sft: 1750
Northeast facing * Car parking available * 3rd floor, 3 bed rooms #Apartment construction in 2017, 4 years old,
Call : 9440662699

'S' Rice Suppliers
Eat Healthy
Ph: 9849741984

**CONTRACT PROJECT JOBS**

1) 2 years Java experience who are interested to work on C++ and QT programming work - 4 positions

2) 2 years in database experience - 2 positions

3) 2 years in Networking - 1 position

4) 2 years in Testing- 2positions
5) 2 years in GIS experience - 3 positions

Contact:
Ramana-+919949794297
ramana@sresol.com


Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699,Email: rajadhanivartalu@gmail.com